నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
సోమవారం
07, జులై,2025

## రెండవ రోజు కొనసాగుతున్న ఐక్యత పౌండేషన్ ఉచిత కంటి వైద్య శిభిరం

**కల్వకుర్తి,జులై 6,నవభూమిన్యూస్:**-రెండవ రోజుకల్వకుర్తి పట్టణం కేంద్రంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రముఖ గైనకాలజిస్ట్ %ఽ% మానవతా ఫౌండేషన్ ఫౌండర్ డా.రమ్య మాట్లాడుతూ..నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలతో వారి కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని ఫర్ సేవలను కొనియాడారు,కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణి కూడా చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపేప్రయత్నం చేస్తున్నారని వారికి తన ప్రత్యేక అభినందనలుతెలిపారు,వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ వారికి కంటి చికిత్సలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి,ఉచిత కంటి శస్త్ర చికిత్సలు వాటి అవశ్యకతను వివరించి,ఈ సదవకాశాన్ని అందరికీతెలియజేయాలని కోరారు,కల్వకుర్తి పరిసర ప్రాంత ప్రజలందరు కూడా ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ రమ్యతెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్,ప్రవీణ్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,జైపాల్ రెడ్డి,యూనఫ్,రఘు,గణేష్,రమేష్ నాయక్,శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ,మహేష్, భాస్కర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 06** కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు . పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోతగల్లదానయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దల యాదయ్య, అధ్యక్షుడు పోత గళ్ళ సతీష్ , ప్రధాన కార్యదర్శి గ్యార సందీప్,మాదిగ మహాజన సంఘ అధ్యక్షులు నల్ల లక్ష్మణ్ ,కొమ్ము లక్ష్మణ్, యువజన సంఘం మాజీ అధ్యక్షులు జోగుబలేందర్, చెరుకు నరేష్ ,ముతాపురం రవి ,కొమ్ము సంతోష్ ,యువజన సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 06** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలోని పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హాజరై ఉదయం నుండి ఉపవాస దీక్షలను ఒడి భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో. మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ,పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ, ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోరణాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరినాథ్, సభ్యులు పో ట్టబత్తిని లక్ష్మయ్య, సకినాల సిద్దేశ్వర్, సీతా పాండు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి

**కల్వకుర్తి,జూన్ 6,నవభూమిన్యూస్:**-టి యు డబ్ల్యు జె ( ఐ జె యు)నాగర్ కర్నూల్ జిల్లా నాలుగవ మహాసభలు ఈనెల 8 వ తేది ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం లోని శ్రీపురం రోడ్డు లోని రూబీ గార్డెన్ లో నిర్వహిస్తున్నాము అని జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి కోరారు. ఈనెల 8 న మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే మహాసభకుముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి,శాసనసభ్యులు వంశీకృష్ణ,కసిరెడ్డినారాయణ రెడ్డి,కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి లు హాజరు కానున్నారు అని తెలిపారు. యూనియన్ పెద్దలు విరహత్ అలీ రాష్ట్ర అధ్యక్షులు, కె రామ్ నారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగునూరి శేఖర్ ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, మధు గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, హాజరవుతున్నారు. కాబట్టి జిల్లాలోని మన యూనియన్ మండల నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు,యూనియన్ సభ్యులు అందరూ ఈ మహాసభకు హాజరై మహాసభ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నము అని జిల్లా కన్వీనర్ గోలి సుదర్శన్ రెడ్డి కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం జులై06 నవభూమి:** మహాముత్తారం మండలం ములుగుపల్లి 11కేవీ ఫీడర్ పై చెట్ల కొమ్మలు తీయుట మరియు మరమ్మత్తు పనుల దృష్ట్యా సోమవారం విద్యుత్ అంతరాయం కలుగునని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. వజినపల్లి, స్తంభంపల్లి పీపీ, ములుగుపల్లి, దుంపిల్లపల్లి, బొగ్గులపల్లి, పోలారం, ఉట్లపల్లి ప్రాంతాలలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

## జిల్లా కెవీపీఎస్ ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

**పీపనగండ్ల,జులై 7 నవభూమి** పీపనగండ్ల మండల కేంద్రంలో కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ కు వివిధ రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పాము రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మీసాల రాజశేఖర్, మండల కాంగ్రెస్ మీడియా సోషల్ ఇంచార్జ్ వర్మ, బండారు విష్ణు, సురేష్, దీపక్, రాము తదితరులు పాల్గొన్నారు.



### కొల్లాపూర్‌తోపాటు రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇండ్ల కోసం

# మరోసారి సీఎం దృష్టికి తీసుకు వెళ్తాం

- మీ దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా, ఇంటెలిజెన్స్ ద్వారా ప్రభుత్వ దృష్టికి వెళ్ళింది
- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య





**పీపనగండ్ల జులై 7 నవభూమి** కొల్లాపూర్ లో రెండు వారాలుగా పోరాట పటిమ ప్రదర్శిస్తూ ఇండ్ల స్థలాల కోసం ఉద్యమిస్తున్నారు మీకు అండగా టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచంద్రం తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు బి కురుమయ్య కారంగి గోవిందు కళ్లెపు భాను ప్రకాష్ రామకృష్ణ కేశవులు నరేష్ రాము మల్లేష్ దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలకు సంఘీభావంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ,,, జర్నలిస్టుల సమస్య గత 40 ఏళ్ల నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో ఈ సమస్య పరిష్కారం కోసం చిట్టచివరి వరకు ఉద్యమాలు చేపట్టిన ఘనత టిడబ్ల్యూజేఎఫ్ సంఘానిదేనన్నారు 35 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో 10 ఏళ్ల నుండి తెలంగాణలో జర్నలిస్టుల సమస్యల పట్ల పరిణామాలు ఎదుర్కొంటుందన్నారు.రాష్ట్రంలో జిల్లాలలో నియోజకవర్గాలలో మండలాలలో మండల కేంద్రాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తాం అని చెప్పి గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటించాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్న కొంత మిగతా వాటిపై న్యాయపరమైన అంశాలు అడ్డంకిగా ఉన్నందున వాటిని చేదించే విషయంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు అప్పటివరకు చూస్తూ కూర్చోవాల్సిన అవసరం లేదన్నారు.మన ఆందోళన పోరాటాల ద్వారా ప్రజా ప్రతినిధులకు స్థానిక అధికారులకు రాష్ట్ర అధికారులకు దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉన్నదన్నారు ఉమ్మడి రాష్ట్రంలో 11 జీవోలలో ఉన్న వాటిలో 31, 32, 33, జీవోల ఆధారంగా ఇండ్ల స్థలాలు ఇవ్వమంటున్నాం నేను ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లక్షల ఎకరాల భూము లు బ్యాంకు రుణాలు వస్తున్నారని కొన్ని రోజుల క్రితం 15 లక్షల కోట్ల రూపాయలు అంబానీ ఆదాని మాల్యాలకు ఉచితంగా దానం చేస్తున్నారన్నారు.కానీ ఒక్క పేదవాడు 150, 70 గజాల స్థలం తల దాచుకోవడానికి ఇమ్మంటే మాత్రం నాయకులకు చేతులు రావడం లేదన్నారు లక్షల కోట్లు సంపాదించుకోవడానికి వారు స్థలాలు అడుగుతున్నారు తలదాచుకోవడానికి మనం కొంత భూమిని అడుగుతున్నాం ఈ విషయంలో ప్రభుత్వంతో రాజీ పడేది లేదని తెలిపారు.ముఖ్యమంత్రి దృష్టికి పలుమార్లు ఈ విషయాలను తెలియజేయమన్నారు కొల్లాపూర్ నాగర్ కర్నూల్ తో సహా రాష్ట్రంలోని జిల్లాలు మండలాలు నియోజకవర్గ కేంద్రాల లో జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల విషయంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మరో మారు తీసుకువెళ్తామన్నారు జర్నలిస్టుల సమస్యల కోసం తెలంగాణ న్యాయశాఖ ఇప్పటికే కోర్టులో రివ్యూ పిటిషన్ వేసిందని టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో కోర్టులో న్యాయ పరాటాలు చేస్తున్నాయన్నారు.అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసులు దృష్టి కూడా తీసుకువెళ్లేమని రైల్వే పాసుల కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని చాలా సందర్భాల్లో కలిసి మెమొరండాలు ఇచ్చామని జర్నలిస్టుల పక్షాన ధర్నాలు చేపట్టామని నిరంతర పోరాటాలు చేస్తూ వస్తున్నామని పోరాటాలు చేయక తప్పదని పోరాటాలతోనే సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేద్దామని వారు తెలిపారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాజశేఖర్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ లో మాట్లాడుతూ జర్నలిస్టులో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 12 రోజులుగా దీక్షలు చేయడం జర్నలిస్టులు ఐక్యతకు నిదర్శనం అన్నారు కొల్లాపూర్ దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు అంశం గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని త్వరలో జర్నలిస్టులకు మేలు జరుగుతుందని తెలిపారు పోరాటాల ద్వారానే పరిష్కారం లభిస్తుంది అన్నారు ఇళ్ల స్థలాల మంజూరుకై కొల్లాపూర్ జర్నలిస్టులు టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలను స్ఫూర్తిగా తీసుకొని కార్యనిర్వాహన రూపొందించుకొని రాష్ట్రంలో కూడా ఉద్యమించేందుకు మేము కూడా సిద్ధమవుతున్నామన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులే గౌడ సంఘం జిల్లా నాయకులు చందన్ గౌడ్ ప్రముఖ న్యాయవాది నిరంజన్ మాదిగల ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ డివిజన్ ఉపాధ్యక్షులు స్వామి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఏదుల రాముడు జిల్లా నాయకులు పుట్టపాక రాము పట్టణ అధ్యక్షులు సంకటి కురుమయ్య ప్రధాన కార్యదర్శి బాలయ్య ఆదివాసి సాలిడ్ సంస్థ ప్రతినిధి మహేష్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టణ జర్నలిస్టులు చేస్తున్న సేవలను గుర్తింపుగా కోరే చిన్న కోరిక ఇండ్లు ఇండ్ల స్థలాల పంపిణీ విషయంలో పాలకులు చేస్తున్న నిర్లక్ష్యం దారుణమని వారు అన్నారు.సమాజంలో జరుగుతున్నటువంటి సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు వెళ్లడంలో కానీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో గాని జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అట్టివారికి ఇండస్థలాలు మంజూరు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదాన్ని వారు అన్నారు నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం వారిని దీక్షలా దాకా తీసుకువచ్చి రోడ్డుపై ఉంచడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు అన్నారు జర్నలిస్టులు ఎన్నో ప్రయాసలకు లోన్అవుతూ చాలా దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వర్తింపజేసి నట్లే ప్రభుత్వనికి ప్రజలకు సేవలు చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

### విద్యార్థినులను ఇబ్బందుల పాలు చేస్తున్న మిన ఇంజనీరింగ్ కాలేజీపై

# చట్టపర చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు



**మిర్యాలగూడ నవభూమి జులై 6:-** విద్యార్థినీలను నానా ఇబ్బందులు పెడుతున్న మీనా కాలేజ్(ఇన్స్టిట్యూట్ సైన్స్ అండ్ టెక్నాలజీ) యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాలేజీని మూసివేయాలనీ దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, వస్కుల మట్టయ్యలు కోరారు. స్థానిక ఐఏంఏ భవనంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మీనా ఇంజనీరింగ్ కాలేజ్ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీళ్ళకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థినులను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, మహబూబ్నగర్ జిల్లా, అడ్డాకల్ మండలం, రాచాల గ్రామానికి చెందిన మబ్బు చందన, తండ్రి మన్యమయ్య దగ్గరికి మీనా కాలేజీ ఆస్మా టీం వెళ్లి వీరిని బాగా మోటివేషన్ చేసి వీరికి మాయ మాటలు చెప్పి, బాండు రాయించి ఇచ్చారన్నారు, ఇప్పుడు ఆ విద్యార్థినికి ఇంజనీరింగ్ చేయడం ఇష్టం లేక, డిగ్రీ చేద్దామని చైర్మన్ మహమూద్ అలీ దగ్గరికి వెళ్లి ప్రాధేయపడి బ్రతిమాలి, కూతురు తండ్రి కాళ్ళపై పడిన వినలేదన్నారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన కొలుకులపల్లి అఖిల ఇంటి దగ్గరికి వెళ్లి, తనకు తండ్రి లేడు, ఆమెను కూడా అదే విధంగా కారులో తన దగ్గరికి టీం ఆస్మా, టీం పోయి ఆమెను కూడా అదే విధంగా మోటివేషన్ చేసి, మాయ మాటలు రకరకాలుగా చెప్పి, సర్టిఫికెట్లు తీసుకున్నారన్నారు. గత రెండు మూడు రోజులుగా సర్టిఫికెట్ ఇవ్వమని చైర్మన్ మహమూద్ అలీని అడిగినా, ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్న విషయాన్ని అదనపు జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, టూ టౌన్ సిఐకి, ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు, డిపార్ట్మెంట్ వారు వీరికి సహకరించి, దళిత విద్యార్థినులకు న్యాయం జరిగేలా చూడాలని, అదేవిధంగా మీనా కాలేజీ యజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో దళిత ఐక్య సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామన్నారు, సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, బోప్పని నగేష్, మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తాళ్లపల్లి సురేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, లావురి రవీందర్ నాయక్, ఎల్హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు, ఇస్లావత్ సైదానాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదెగొని మహేష్ గౌడ్, యువజన నాయకులు పట్టేటి రమేష్ పాల్గొన్నారు.

## పరిశ్రమలతో వ్యవసాయ రంగానికి ప్రమాదం

**రాంనగర్, నవభూమి:**-పాలమూరు జిల్లాకు వస్తున్న పరిశ్రమలతో వ్యవసాయ రంగానికి ప్రమాదం పొంచి ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో వ్యవసాయ రంగాన్ని విచ్ఛిన్నం చేసే పరిశ్రమలకు అనుమతులిస్తూ కార్పొరేట్ కంపెనీల జేబులు నింపుతున్నారని ఆరోపించారు. అనారోగ్యాన్ని తీసకొస్తున్న పాలకుల తీరుకు వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రజా సంఘాలతో ప్రజా ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల జీవనంపై జరిగిన సదస్సులో పలువురు ప్రముఖులు హెచ్‌సీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, పర్యావరణ వేత్త చంద్రశేఖరశర్మ తదితరులు మాట్లాడారు. వ్యవసాయ ఆ ధారిత రంగాలకు నీటి వనరుల పంపిణీ సరగ్గా లేక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగే పరిశ్రమలకు అనుమతులు ఇస్తూ అభివృద్ధి అని చెప్పుకోవడం శోచనీయమన్నారు. పాలమూరులో కల్తీ కల్లు రాజ్యం మేలుతుందని ఆరోపించారు. పాలమూరు నీటి వనరులు అక్కడి ప్రజలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం సరికాదన్నారు. ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు అనుమతులు నిరాకరించాలన్నారు. పాలమూరుకు వచ్చే పరిశ్రమలన్నీ వ్యవసాయాన్ని నాశనం కోరే పరిశ్రమలేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎం.కోదండరాం మాట్లాడుతూ పాలమూరు జిల్లా అభివృద్ధికి ఈ సదస్సులో చర్చించిన అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాస్త్రవేత్త బాబురావు, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రాజేంద్రబాబు, చంద్రశేఖర్, తిమ్మప్ప, రెహ్మాన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి: అయితే మల్లేష్



**రాయపర్తి జులై 6 (నవభూమి):** రాయపర్తి తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల దగ్గర అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతదేశ మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్, ప్రధాన కార్యదర్శి గారే శ్రీనివాస్ స్థానిక ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ , పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలు పెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐత సంపత్, సోడపు శ్రీనివాస్, మైస మహేందర్, కిరణ్ సామెల్, రాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ మెంటన్ డే సందర్భంగా ఘనంగా షటిల్ టోర్నమెంట్

### బహుమతులు ప్రధానం చేసిన కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం,జులై 6 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ బ్యాట్ మెంటన్ డే సందర్భంగా మండల కేంద్రం లోని ఆదర్శ నగర్ కాలనీలో ఘనంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో 12 జట్లు పాల్గొన్నాయి.ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి ఆత్మకూరి కుమార్ యాదవ్,మెరుగు వరుణ్,ద్వితీయ బహుమతి హాట్కార్ రమేష్,మారుపాక రాజేంద్ర ప్రసాద్ లు గెలుపొందారు.మొదటి బహుమతి గెలుపొందిన వారికి 1116/- రూపాయలు, రెండో బహుమతి 516/- రూపాయలు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రధానం చేసారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ మాట్లాడుతూ గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ గెలుపు,ఓటములు క్రీడలలో సహజమని,క్రీడలతో శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసం ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని క్రీడాకారులకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఆత్మకూరి కుమార్ యాదవ్,హాట్కార్ రమేష్ నాయక్,గడ్డం కొమురయ్య యాదవ్,ఓలపు శ్రీనివాస్,పున్నం రమేష్,మారుపాక రాజేంద్రప్రసాద్,నందు,నవీన్, ఉదయ్,వరుణ్,రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ దామెరకుంట నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కాటారం,జులై 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట గ్రామంలో శనివారం రోజున ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ,జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామ చందర్ మాదిగ,ఏంఎస్ఎఫ్ మలహర్ మండల అధ్యక్షుడు ఇందారపు సిద్దు,జిల్లెల్ల శంకర్ ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కనుకుట్ల సుదర్శన్, ఉపాధ్యక్షులుగా కనుకుట్ల బొందయ్య,తోటపల్లి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్, కోశాధికారిగా జిల్లెల్ల లక్ష్మణ్,సంయుక్త కార్యదర్శి గా కనుకుట్ల మహేష్, ప్రచార కమిటీ కార్యదర్శి గా జిల్లెల్ల సమ్మయ్య,సలహా దారుడుగా తోటపల్లి రవి, తోటపల్లి పోచయ్యలను అలాగే ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ అధ్యక్షులుగా జిల్లెల్ల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో కనుకుట్ల జగన్,రాకేష్,అన్వేష్,సందీప్, విష్ణువర్ధన్,బన్నీ,తిమోతి,అరుణ్,మహేందర్, లక్ష్మణ్,అక్షయ్ పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ టౌన్ జులై 06, నవభూమి ప్రతినిధి:** ఈ రోజు(సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జులై 08, మంగళవారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు మహబూబాబాద్, కేసముద్రం మండలాల్లో పర్యటన నిర్వహించనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయి అధికారులు పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమై ఉండాల్సిన పరిస్థితి ఉన్నందున, వారు ప్రజావాణిలో పాల్గొనలేని అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ దరఖాస్తులతో సోమవారం రోజున కార్యాలయానికి రావద్దని జిల్లా కలెక్టర్ కోరారు.

నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
సోమవారం
07। జులై,2025

# 9నాటి సమ్మెతో కార్మిక వర్గ శక్తిని చాటుదాం



**రామకృష్ణాపూర్-నవభూమి** జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని,కార్మిక శక్తిని చాటాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుండి మందమర్రి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు చెంపపెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని డిమాండ్ చేశారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఆయుధమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతులకు కనీసం మద్దతును ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 10 గంటలకు వరకు పని చేయి పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు.మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాటే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి,ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్యల,జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్,రాష్ట్ర కమిటీ సభ్యులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ ఆదర్శప్రాయుడు: చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, జూలై 06 నవభూమి:** బడుగు బలహీన వర్గాలకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన బాబు జగ్జీవన్ రావ్ అందరికీ ఆదర్శప్రాయం అని చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 39 వర్ధంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూ స్వాతంత్ర్య, సామజిక ఉద్యమ పోరాటాలు చేసిన మహనీయుడని కొనియాడారు. పేదరికం నిరక్షరాస్యత అధికంగా ఉన్న దళిత వర్గాల్లో చైతన్యం నింపి వారి హక్కుల కోసం పోరాడిన బాబు జగ్జీవన్ ఆశయాలు ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఎంపిటీసీ గుండాల రాములు గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు, చేవెళ్ల మార్కెటింగ్ డైరెక్టర్ కొజ్జంకి సత్యనారాయణ, కందాడ మాణిక్యం, కొజ్జంకి దుర్గాప్రసాద్, పొట్ట నరసింహులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ జన్మదిన వేడుకలు

### నిర్వహించిన జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల,జులై 7 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధిలో నిరంజన్ సహాయం ఉందని ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు పాల్గొని కేక్ కట్ చేశారు.

# నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

### కాటారం తహసీల్దార్ నాగరాజు



**కాటారం,జులై 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూడా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించ బడునని కాటారం తహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియ జేసారు.అందులో బాగంగా ఈ రోజు సోమవారం కాటారం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడునని,గ్రామాల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.

# పాలకవీడు నూతన ఎస్ఐగా ఆర్. కోటేష్ బాధ్యతలు స్వీకరణ



**పాలకీడు జూలై 6 నవభూమి ప్రతినిధి** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల ఎస్ ఐ గా ఆర్. కోటేష్ నియమితు లయ్యారు.ఈ నేపథ్యంలో ఆదివారం పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ:జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు

**వీపనగండ్ల,జులై 7 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో జెండా ఆవిష్కరణ పనులను పరిశీలించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగే ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సంబంధించిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ సంఘం వెనుకబడిన అన్ని కులాల హక్కుల కోసం పోరాటం చేసిందని అన్నారు. సుదీర్ఘకాల వర్గీకరణ పోరాట ఫలితంగా ఏబిసిడి సాధించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మీసాల రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు బోరెల్లి శేఖర్, రామస్వామి, బోరెల్లి గుట్టలయ్య, మంద బాలకృష్ణ, కురుమయ్య, ఆనంద్, మధు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన నిలబడేదీ కలం,గళం,జర్నలిజం

- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు
- ఎంఎల్ఏ బిఎల్ఆర్
- శాంతిభద్రతలలో సహకారం అవసరం
- డీఎస్పీ రాజశేఖర్రాజు
- జర్నలిస్టుల హక్కులను కాపాడాలి
- జిల్లా అధ్యక్షులు అయూబ్











**మిర్యాలగూడ నవభూమి, జూలై 6:-** ప్రజల పక్షాన నిలబడేదీ గళం, కలం, జర్నలిజమని మిర్యాలగూడ శాసనసభ్యు లు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. సామాజిక సేవ నుండి ఎమ్మెల్యేగా ఎదిగానని జర్నలిస్టుల సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయిస్తామనారు. మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా త్వరలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తామన్నారు. సమాజ మార్పు కోసం జర్నలిస్టులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేయాలని అలాంటి విషయాలపై పూర్తి సహకార%శీ% అందిస్తామన్నారు. అవాస్తవాలను రాసి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వాములు కావాలన్నారు. నియోజవర్గస్థాయిలో ఇంత మంది జర్నలిస్టులు ఒక వేదికలో కనిపించడం సంతోష తగ్గ విషయమన్నారు. సామాజిక కార్యకర్తగా రాజకీయాల్లో వచ్చానని ఇప్పుడిప్పుడే రాజకీయాలు నేర్చుకుంటున్నానని ఏ ఒక్కరికి ఆపద వచ్చిన దృష్టికి తీసుకువస్తే ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.నియోజవర్గంలో శాంతిభద్రతలు కాపాడేందుకు జర్నలిస్టులు సహకరించాలని స్థానిక డిఎస్పి కె.రాజశేఖర్ రాజు కోరారు. నియోజవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, అవినీతి, అక్రమాలు తమ దృష్టికి తీసుకువస్తే అరికట్టేందుకు చర్యలు తీసుకుంటానన్నారు ఇప్పటివరకు జర్నలిస్టులు శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసులకు ఎంతో సహకారీస్తున్నారని భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని కోరారు. తాను అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో ఎక్కువ కాలం పని చేశానని, ఇప్పుడు నల్గొండ జిల్లాలో మిర్యాలగూడలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. పోలీస్ శాఖకు జర్నలిస్టులు అందిస్తున్న సహకారం గొప్పదన్నారు.నియోజవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయూబ్ కోరారు. జర్నలిజం ఒక బాధ్యత అని, సామాజిక సేవ అని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం అహర్నిశలు జర్నలిస్టులు కృషి చేస్తున్నారని పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షతను విడనాడాలని సూచించారు. మండలాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని దీనికి ఎమ్మెల్యే, అధికారులు సహకరించాలన్నారు. అనారోగ్యాలకు గురైనప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య సేవలో రాయితీలు కల్పించాలని సూచించారు. హామీ ప్రకారం మిర్యాలగూడలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే, అధికారులు ముందుకు రావడం హర్షనీయమన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సంఘాల కతీతంగా జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలన్నారు.జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కులు సాధించబడతాయని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడపురి వెంకన్న అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగంపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని వాస్తవంగా దానికి భిన్నంగా జర్నలిస్టులు జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే గొప్పగా ఉంటారని కానీ వారి కుటుంబాలు దయనీయ స్థితిలో గడుపుతున్నారని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై దృష్టిపెట్టే జర్నలిస్టుల సంక్షేమం కోసం పాలకులు సహకారం అందించాలన్నారు. కడుపులో ఎన్నో బాధలున్న వార్త సేకరించడంలో వాటిని మర్చిపోయి ప్రజలను చైతన్య పరచడానికి జర్నలిస్టులు ఆరాటపడుతుంటారన్నారు. యాజమాన్యాల ఒత్తిడిలను ఎదుర్కొని ఎన్నో ఆటుపోట్లతో జర్నలిస్టు వృత్తిని కొనసాగిస్తుంటారని అలాంటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పాలకులు అధికారులు చొరవ చూపాలన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజెఎఫ్ మాత్రమే పోరాటం చేస్తుందని అండగా నిలవాలని జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాజా హమీదొద్దీన్ అన్నారు. ఫెడరేషన్ ఏర్పాటు చేసిన అటువంటి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండలం నుంచి రాష్ట్ర రాజధాని వరకు అనేక ఉద్యమాలు జరిపారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందని, జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని జర్నలిస్టులందరూ ఫెడరేషన్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.జర్నలిస్టుల ఐక్యత కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందని నేషనల్ కౌన్సిల్ సభ్యులు గుండా మహేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ అనేక ఉద్యమాలు చేసిందని జర్నలిస్టులందరూ ఫెడరేషన్ అండగా నిలిచి బలోపేతం చేయాలన్నారు. నియోజవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్నారు.నిత్యం విధి నిర్వహణలో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనిదని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. గ్రామస్థాయి నుండి అనేక సమస్యలను పత్రికల ద్వారా వెలుగులకు తెచ్చి వాటి పరిష్కారం కోసం జర్నలిస్టులు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో సూచనలు సలహాలు అందించాలని గుర్తు చేశారు. జర్నలిస్టులతో ఎంతోకాలంగా తనకు స్నేహబంధం ఉందని తెలిపారు. ఒకే వేదికపై ఇంత మంది జర్నలిస్టులు పాలు పంచుకోవడం హర్షణీయమన్నారు.అనంతరం ఎమ్మెల్యే, డిఎస్పి లకు శాలువ, పూల బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వాడపల్లి రమేష్, ఇలియాస్, నాగయ్య, కొండలు, పుల్లారెడ్డి, కాతోజు నాగచారి, కిషోర్, రాంప్రసాద్, ఉప్పుతల మహేష్, బంటు శ్రీను, అరుణ్, నాగరాజు, నాగేందర్, నక్క శ్రీను, ఉమర్, నాసర్, రఫీ, మహిమూద్, బుర్హాన్, చంద్రశేఖర్, వసీం, సతీష్, బి సురేష్, శ్రీనివాస్రెడ్డి, నరసింహ, మచ్చ శ్రీను, సైదులు, నాగేందర్, రాము, పార్థు, వినయ్ పాల్గొన్నారు. ఉత్సాహభరితంగా సాగిన సమావేశంలో వంద మంది జర్నలిస్టులు హాజరయ్యారు. సభ అనంతరం ఎమ్మెల్యే డీఎస్పీలను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా డిసిసి ప్రధాన కార్యదర్శి బాలుకు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్ లను సన్మానించారు. అందరికీ మెమెంటో అందజేశారు.

### భారత తొలిఉపప్రధాని జగ్జీవన్ రాంకు ఘనంగా

# నివాళులర్పించిన డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం

**మిర్యాలగూడ నవభూమి జూలై 6:-** భారత ఉప ప్రధాని కార్మిక నాయకుడు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39 వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడన్నారు.జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే అంటరానితనం, సామాజిక వివక్షను ఎదుర్కొన్నారు.1935లో దళితుల సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు., తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.సుదీర్ఘ కాలం కేంద్ర రక్షణ, వ్యవసాయం, సమాచార, ప్రసార, రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారన్నారు.జగ్జీవన్ రామ్ అంటరానితనం మరియు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. దళితుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు.జగ్జీవన్ రామ్ దేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్య వ్యక్తిగా గుర్తుండిపోతారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, బిఆర్ఎస్ నాయకులు దైద. వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు ఖాజా, సత్య హరిశ్చంద్ర అధ్యక్షులు పెద్ద ఎల్లయ్య, విహెచ్పిఎస్ నాయకుడు కనక శ్రీను దైద.



వెంకటేష్, పొలేపాక సురేందర్, దైద గోపి, దైద సైదులు, అవిరెండ్ల. సందీప్ కుమార్, బొల్లంపల్లి. వెంకన్న, దైద. శ్రీకాంత్, ఉబ్బపల్లి. రాజు, షేక్.రుహిద్ దైద శరత్ కుమార్, కందికంటి రాజశేఖర్, దైద సాయినాథ్, ఉబ్బపల్లి. రాజ్ కుమార్, కత్తుల. అవినాష్, కత్తుల. సైదులు, పొల్వాయి. క్రాంతి, కోట. రాజు, దైద. రవికిషోర్, కొత్తపల్లి. మనీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**మహాముత్తారం జులై06 నవభూమి:** మహాముత్తారంలోని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని యెడల రైతులకు తదుపరి విడత పీఎం కిసాన్ డబ్బులు పడవని మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీములకు అర్హులు కారని మహాముత్తారం ఏఈఓ ప్రవళిక స్పష్టం చేశారు. కావున మహాముత్తారం శివారులో భూమి గల రైతులందరూ సోమవారం ఉదయం 9 గంటలకు అగ్రికల్చర్ ఆఫీస్ నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# యువత స్వయం ఉపాధితో నలుగురికి ఉపాధి కల్పించాలి

**ఇబ్రహీంపట్నం, జులై 6 (నవభూమి ప్రతినిధి):** యువత స్వయం ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి అవకాశం కల్పించాలని టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్, బిర్యాని సెంటర్ ను మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ అన్వేషణలో కాలయాపన చేయకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు పొందడం కష్టతరం అయిందని చెప్పారు. యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని చెప్పారు. హోటల్లో పరిశుభ్రత పాటించి వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు తదితరులు పాల్గొన్నారు.






# సమసమాజ స్థాపనకు పోరాటం

**సిరిసిల్ల నవభూమి:-**కేంద్రంలోని బీజేపీకి సెక్యులర్ సోషలిజం పదాలంటే భయం, సమసమాజ స్థాపనకు ఎర్రజెండా పోరాటం చేస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ పట్టణ అధ్యక్షుడు పంతం రవి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపన కొరకు ఎర్రజెండా పోరాటం చేస్తుందన్నారు. ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్య నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాడే పార్టీ సీపీఐ మాత్రమే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నే వాడికి భూమి కావాలని శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపం చానికి విప్లవ పాఠాలు నేర్పడంలో సీపీఐ నాయకత్వం వహించిందని అన్నా రు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయా లకు పాల్పడుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. పేదవారి నడ్డి విరిచే విధంగా బీజేపీ ప్రభుత్వం మళ్లీ వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర ఇవ్వాలని ఎరువులు విత్తనాలు సబ్సిడీపైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న మారణ హోమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్య దర్శి మంద సుదర్శన్, మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్ పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in



# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



**సిరిసిల్ల నవభూమి:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్య త్తును కాపాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశా రు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల నుంచి పెం డింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్‌మెంట్స్‌లతో పాటు స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి నాయకులు నిరసనలు తెలిపారు. ఈ సం దర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రైవేటు కళాశాల యాజ మాన్యాలు ఫీజుల కోసం విద్యార్థలను తీవ్ర ఇబ్బందులకు గురుచేస్తున్నాయని ఆరోపిం చారు. అప్పులు తెచ్చి మేము విద్యాసంస్థ లను నడపలేమని పరీక్షలు బాయ్‌కాట్ చే స్తున్నాయని, మరోపక్క విద్యార్థుల నుంచి పెండింగ్ ఫీజులను బలవంతగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభు త్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నా రు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పైచదువులకు పోవా లంటే సర్టిఫికేట్‌ల కోసం కళాశాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. కొన్ని కళాశాలలు కూడా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఉద్యమాలను చేపడుతామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు డాక్టర్ కే చంద్రశేఖర్ ఆసుపత్రి వారి ఉదారత

**1000 లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి వాటర్ ట్యాంక్ బహూకరణ**

**కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ను డాక్టర్ కే చంద్రశేఖర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో బహూకరించడం జరిగిందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో నీటి ఎద్దడిని గుర్తించి స్వచ్ఛందంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆసుపత్రి యాజమాన్యం స్పందించి వెంటనే ప్రభుత్వ పాఠశాలకు మంచినీటి ట్యాంకును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరఫున, వారి తల్లిదండ్రుల తరఫున తమ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత పేర్కొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ

**కాంగ్రెస్ యాచారం ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**మొహర్రం ఉత్సవాల్లో బట్టు శ్రీనివాస్ అన్నదానం**



**ఇబ్రహీంపట్నం, జులై 6 (నవభూమి ప్రతినిధి):** మొహర్రం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మొహరం పండుగ ఉత్సాహాల సందర్భంగా రూ. 40 వేలతో యాచారం మండలం మాల్ గ్రామంలో ముస్లిం సోదరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మాల్ గ్రామపంచాయతీ ప్రజలకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం మొహరం పండుగ డప్పుల చప్పుళ్ళతో ఆటపాటలతో ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు ఉన్నటువంటి రేకుల షెడ్డును పిల్లర్లతో స్లాబు వేయిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే సంవత్సరంలో ఆ స్లాబ్ కింద మొహరం పండుగ వేడుకలు జరిపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు జంగయ్య, కప్పాటి యాదయ్య, మారగొని సత్తయ్య, బట్టు యాదయ్య, చెల్లి దేవేందర్, కప్పటి వెంకటేష్, దేరంగుల గండయ్య, దాసరి సాంబయ్య, చిన్నోళ్ల మల్లయ్య, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి



**ఆసిఫాబాద్ నవభూమి:–** అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పకథం ద్వారా అర్హులైన నిరుపేదలకు గూడు కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బేసిమెంట్ స్థాయి వరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తర్వరగా చేయాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనం నాణ్యత, వంట పాత్రలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని సందర్శించి దివ్యాంగులకు అందిస్తున్న సేవలు, శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. సదరం శిబిరానికి హాజరైన వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి పారదర్శకంగా ధ్రువపత్రాలు జారీచేయాలని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రేకొండలో బీరప్ప బోనాలు



**చిగురుమామిడి, నవభూమి:–** తొలి ఏకాదశి పర్వదిన పురస్కరించుకొని మండలంలోని రేకొండ గ్రామంలోని పెద్దమ్మ పల్లెలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరయ్య బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇంటింటా మహిళలు బోనాలతో బయలుదేరగా యువకులు డప్పు, చప్పులతో విన్యాసాలు చేస్తూ నృత్యాలు చేశారు. ఊరి పొలిమేరలో ఉన్న బీరప్ప దేవాలయం వద్దకు వెళ్లి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతీ ఏటా తొలి ఏకాదశి రోజున బోనాలను తీసుకెళ్లి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని కురుమ సంఘ పెద్దలు తెలిపారు. ఈ వేడుకల్లో కురుమ సంఘ పెద్దలు కొంగోండ చేరాలు, కంప కుమార్, పి క్కాల అంజయ్య, లింగయ్య, శ్రీనివాస్, పీరళ్ళ అజయ్, పీరళ్ల కుమారస్వామి, పీరల్ల రాజ్ కుమార్, పీరల్ల రామకృష్ణ, పీరళ్ళ రాహుల్, ప్రవీణ్, రవీందర్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

# విద్య ద్వారానే విజ్ఞానం - ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలి

**◆ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు పి నరసింహ**

**◆జ్ఞానమాల నిర్వహించడం పట్ల అభినందనలు**

**అల్వాల్, నవ భూమి ప్రతినిధి, జూలై 6:** మహనీయులు అడుగుజాడల్లో సమ సమాజం ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరూ విద్య ద్వారానే విజ్ఞానం పొందుతారని విజ్ఞానం ద్వారానే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు మరియు విశ్రాంత ఏజీఎం పి నరసింహ చెప్పారు . ఆదివారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ లో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో 76 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా మహనీయులైన విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరైన పి నరసింహను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరికి విద్య అవసరమని విద్య ద్వారానే ప్రతి ఒక్కరు విజ్ఞానవంతులు అవుతారని దానిద్వారా ప్రతి ఒక్కరి కుటుంబం సమాజం బాగుపడుతుందని చెప్పారు. ఇప్పటినుండి విద్యార్థి విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా వారిని ప్రోత్సహించి అండగా నిలిస్తే మంచి ఫలితాలు వస్తాయని అని చెప్పారు. అణగారిన సమాజం నుండి విద్యావంతులు కావాలని దానికోసం ప్రత్యేక శిక్షణను కౌకుల్లో ఏర్పాటు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు . జ్ఞానమాల నిర్వహణ పట్ల ఆయన కమిటీ సభ్యులను అభినందించారు . కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు. (జేబీఎస్) సలహాదారులు జిపి శ్యామ్ రావు. పేరుపల్లి రాజేష్. మహనీయులకు పూల మాలంకరణ చేసి గౌరవ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి వర్ధంతి రోజు పురస్కరించుకొని .దళిత జాతుల అభ్యున్నతి కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడా రు కార్యక్రమంలో దళిత రత్న పోతరాజు శ్రీనివాస్.( జేబీఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ. కోశాధికారి మేకల రమేష్ బత్తుల దుర్గా దాస్. డిఎల్ సర్ వేస్. ఆర్ వీరన్ కుమార్. వై రవి. రవి కాప్లే .ఆస శ్రవణ్ కుమార్. మహిళా అంబేద్కర్ నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. డి నాగమణి .డీ జయమ్మ. కే పద్మిని. బీ మాల. మొదలగువారు పాల్గొని. జై భీమ్ నినాదాలతో. ఘనంగా నివాళులు అర్పించారు.

**యాప్రాల్‌లో 77 వ వారం జ్ఞానమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో 77వ జ్ఞాన మాల కార్యక్రమం విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు చైర్మన్ ఎర్రోళ్ల పెంటయ్య రాచ దయానంద్ ఎర్రోళ్ల నర్సింగ్ రావు బుర్కా కృష్ణ వైఫై నరసింహ ఎం యాదగిరి ఆలూరి రామచందర్ ఏపీ బాబు డివై కృష్ణ మరియు సంఘ అధ్యక్షులు చిర్రా మహేష్ కుమార్ సెక్రటరీ బుర్కా ప్రేమ్ కుమార్ కొత్త ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ మాల రాజు రాచ రవి రామగల సురేష్, గాలం కృష్ణ కీసరి బాల నరసింహ,రామకృష్ణ బాతు, రాము, మహిళా నాయకులు పాల్గొన్నారు తర్వాత భారత మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ 36వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు సమర్పించి సంఘ సభ్యులు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలియజేసారు.

**అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి**

లోతుకుంటలో 122 వ వారం జ్ఞానమాల అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు కోరారు ఆదివారం కంటోన్మెంట్ అల్వాల్ సరిహద్దులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 122 వ జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు .

**ఆనంద్ బాగ్ లో 200 వ వారం జ్ఞానమాల**

విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో 200 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కో లిపాక రామ్ మోహన్ , రాజయ్య , అడ్వి బాను ప్రకాష్ ఏకాంబరం రమేష్ ప్రసాద్ ( డాలర్) మరియు సద్గుణ రావు నర్మెట నర్సిం,దుర్గా ప్రసాద్,ద్రా రా మకృష్ణ, త్యాగ రాజ్ లు పాల్గొన్నారు.

















# వీధి వ్యాపారులకు చేయూత



**జగిత్యాల, నవభూమి:–** వీధి వ్యాపారులను పొదుపు వైపు మళ్లించి వ్యాపార అభివృద్ధికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. జిల్లా పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సీఐజీ)లను ఏర్పాటు చేయాలని మెప్మాకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 75 సంఘాలు ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ప్రతి గ్రూపులో ఐదు నుంచి పది మంది సభ్యులు ఉండేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో 16,981 మంది వీధి వ్యాపారులను గుర్తించారు. వీరితో ఏర్పాటు చేసే గ్రూపుల్లో ఎంపిక చేసిన సంఘాల్లోని సభ్యులకు ముందుగా శిక్షణ ఇవ్వనున్నారు. వారు బ్యాంకు ఖాతాలు తెరిచిన వెంటనే సంఘాల పొదుపు ప్రక్రియను పరిశీలించి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించనున్నారు. ఆరు నెలల తర్వాత సంఘాలకు మొదటి విడతగా రూ.లక్ష, తర్వాత రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణం పొందేలా ప్రణాళిక రూపొందించారు. వీధి వ్యాపారులు ప్రత్యేకంగా వ్యాపారం చేసుకోవడానికి వీలుగా పీఎం స్వనిధి పథకం కింద దుకాణాలు నిర్మించనున్నారు.ఫవీధి వ్యాపారులకు రేకుల షెడ్లు జిల్లా కేంద్రమైన జగిత్యాలలో గొల్లపల్లి రోడ్డు వైపు 37 రేకుల షెడ్లు, కోరుట్ల మున్సిపాలిటీలో కల్లూరు రోడ్డులో 12 రేకుల షెడ్లు, ఐబీ రోడ్డులో 20 షెడ్లు, మెట్‌పల్లి బస్‌డిపో సమీపంలో 25 రేకుల షెడ్లు నిర్మించారు. వీటిని పలువురు వీధి వ్యాపారులకు కేటాయించారు. మిగితా రెండు మున్సిపాలిటీల్లోనూ వీటిని నిర్మించడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఫసభ్యులకు బీమా సదుపాయం..పొదుపు సంఘంలో సభ్యులుగా చేరిన వ్యాపారులకు రూ.2 లక్షల బీమా సదుపాయం కల్పించనున్నారు. ప్రమాదవశాత్తు సభ్యులు మృతిచెందితే వారికి బీమా వర్తిస్తుంది. ఈ మేరకు వీధి వ్యాపారులకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో గుర్తింపుకార్డులు అందజేశారు. దుకాణాలు కేటాయించిన వారితో పట్టణ వ్యాపారుల కమిటీని ఏర్పాటు చేయనున్నారు. కమిటీ చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించనున్నారు.రుణం ఇప్పిస్తాం దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, మెప్మా జిల్లా అధికారి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో వీధి వ్యాపారులతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో ఏర్పాటు అయ్యే సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించడానికి కృషి చేస్తున్నాం. దీంతో వారికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది.

# సైబర్ క్రైమ్‌పై పోరాటంలో తుంగూర్ యువకుడు

**సారంగాపూర్, నవభూమి:–** బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన కందుకూరి స్వామి అనే యువకుడు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో సైబర్ వారియర్ అనే వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశాడు. సైబర్ క్రైమ్ వల్ల మోసపోయిన వారికి సలహాలను ఇస్తూ ఇంకా ఎవరూ మోసపోకుండా నష్టపోకుండా అవగాహన కల్పిస్తూ సామాజిక సేవలో పాల్గొంటున్నారు. డిజిటల్ యుగంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్ ను బీర్ పూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ కుమార స్వామి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుమార స్వామి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ ఇంటర్నెట్‌ను వాడుతున్నారని, వాడకంతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సైబర్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్ వార్డులు ఇతరులతో పంచుకోవద్దని, ఫోన్ కాల్స్, ఫిషింగ్, మెసేజ్‌లు, సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, లాటరీ మోసాల నుండి అప్రమత్తంగా ఉండాలని యువతను హెచ్చరించారు. జగిత్యాల సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కందుకూరి స్వామి మాట్లాడుతూ సైబర్ భద్రత ఇప్పుడు అన్ని వయస్సుల వారికి అవసరమైందని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలా మందికి ఈ మోసాలపై అవగాహన లేదన్నారు. అందుకే ఈ పోస్టర్ రూపకల్పన చేసి సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే మా లక్ష్యం అన్నారు. ప్రతీ నెలా సైబర్ అవగాహన కార్యక్రమాలు, ఆన్‌లైన్ జూమ్ సెషన్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం మా ప్రణాళిక అని పేర్కొన్నారు.అందుకే ఈ పోస్టర్ రూపకల్పన చేసి సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే మా లక్ష్యం అన్నారు. ప్రతీ నెలా సైబర్ అవగాహన కార్యక్రమాలు, ఆన్‌లైన్ జూమ్ సెషన్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం మా ప్రణాళిక అని పేర్కొన్నారు. ఈ పోస్టర్‌లో ప్రధానంగా ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి, మోసపోతే ఏ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి 1930, ప్రజలు తక్షణం ఎలా స్పందించాలి అన్న విషయాలను స్పష్టంగా రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ కుమార స్వామి, హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ సత్యనారాయణ, సంధ్య, జగిత్యాల సైబర్ వారియర్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కందుకూరి స్వామి, హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆడెపు వెంకటేష్, కందుకూరి మహేష్, కందుకూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి




**బెజ్జూరు, నవభూమి:–** ఓటరు జాబితా సవర ణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్‌స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్ట ర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో నకిలీ ఓటర్లు, చనిపో యిన వారిని గుర్తించి తొలగించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాల న్నారు. ఫారం 6, 7, 8 ముఖ్యమైనవని వీటిలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమం లో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, డీటీ బీమ్లానాయ

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ఆసిఫాబాద్ నవభూమి:–** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నదీం అహ్మద్‌తో కలిసి వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమపద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం, ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలోని ఖాళీస్థలాల్లో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాట ఇతర మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



## ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

**చింతలమానేపల్లి, నవభూమి:–**ఈ వర్షాకాలానికి సంబంధించి పంటల సాగుకు భూమి కలిగిన ప్రతీ రైతుకు రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా పేరిట ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలకు పెట్టుబడి సాయం అందజేసింది. జిల్లాలో ఈ పథకం కింద 1.21 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. దీంతో రైతులు పంటల సాగులో బిజీగా మారారు. మరో వైపు భూమి లేని నిరు పేదలకు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నా రు. అర్హుల జాబితా ఇప్పటికే రూపొందించినా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేకపోవడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం రేషన్ కార్డును యూనిట్‌గా సెంటు భూమి లేని నిరుపేదలను అర్హులుగా గుర్తించారు. అలాగే 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద కనీసం 20 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. అయితే కుటుంబంలో యజమానిగా ఎవరు ఉన్నా సదరు కుటుంబంలోని మహిళను ప్రభుత్వం లబ్ధిదారుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ లెక్కన జిల్లాలో 19,082 మంది అర్హులకు సాయం అందించాలని అధికారులు జాబితాను రూపొందించారు. మొదటి విడత నగదు సాయం ఆరు వేల రూపాయల నగదును ఈ ఏడాది జనవరి 26 తేదీన జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ పథకాల అమలు కోసం మండలానికి ఓ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. జిల్లాలో 15 గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే నగదు జమ చేశారు. మిగిలిన అర్హులకు మార్చి 31 వరకు జమ చేస్తామని పలు మార్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. రెండోవిడత సాయం అందించాల్సిన సమయం వచ్చినా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. అయితే ఇటీవల రైతుభరోసా నిధులు విడుదల చేయడంతో అర్హులు ఆత్మీయ భరోసాపై ఆశలు పెట్టుకున్నారు.

## హుజురాబాద్‌లో బీరన్నకు బోనాల సమర్పణ.. పాల్గొన్న యాదవులు



**హుజురాబాద్ నవభూమి:–**పట్టణంలోని యాదవ నగర్ నుండి యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సిర్సపల్లి ఎక్స్ రోడ్డులో గల బీరన్న దేవాలయం కు భారీ ఎత్తున మహిళలు బోనాలతో ర్యాలీగా బయలుదేరి బీరన్నకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీరన్నకు మొక్కులు చెల్లించారు. సుఖ సంతోషాలతో అందరూ ఉండాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి భాషబోయిన చిన్న రవి, కార్యవర్గ సభ్యులు సింగరేణి రవి, గంద్రకోట సారయ్య, గాదం స్వరూప, మక్కపల్లి కుమార్ స్వామి, భాషబోయిన చిన్న శ్రీనివాస్, భాషబోయిన రవి, ఓదెలు, రవి, మొండయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మక చిత్రాలతోనే సమాజంలో మార్పు.. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



**కోల్ సిటీ, నవభూమి:–**సందేశాత్మక చిత్రాల ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని గోదావరిఖని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (ఏసీపీ) మడత రమేష్ అన్నారు. తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో రాపల్లి కుమార్ పటేల్ రచన, దర్శకత్వంలో నిర్మిస్తున్న రక్షణ అనే లఘుచిత్రం షూటింగ్ ను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆయన ఆదివారం ముఖ్యతిథిగా హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విప్లవం, రౌడీయిజం, చదువు ఈ మూడింటి అంశాలను ఇతివృత్తంగా తీసుకొని తీస్తున్న ఈ చిత్రం ద్వారా కొంతవరకైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజంలో యువత మంచి కంటే చెడుకే తొందరగా ఆకర్షితులవుతున్నారని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఒక పోలీస్ వ్యవస్థతోనే సాధ్యం కాదని, ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. యువత సైతం సమాజ మార్పు కోరుతూ ఇలాంటి లఘుచిత్రాలను తీయాలన్నారు. అనంతరం సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. కాగా ఇందులో నటీ నటులుగా రమాకాంత్, దామెర రాజేశ్, వనపర్తి ప్రభాస్, స్వరూపరాణి, నిర్మల, రాజేశ్వరి, చైతన్య రాణి, జక్కుల స్వప్న, సిరిశెట్టి తిరుపతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దామెర శంకర్, మేజిక్ రాజా, చంద్రపాల్, దయానంద్ గాంధీ, కొమ్ము కుమార్, మేకల శ్రీకాంత్, పటేల్, ఉపేందర్, విజయ్ కుమార్, వంగ శ్రీనివాస్, బెందె నాగభూషణం, డా. శంకర్ లింగం, కళావతి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఆలయాల్లో నాయకుల పూజలు



**సారంగాపూర్, నవభూమి:–** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం, బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో మండల మాజీ వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, గురునాదం మాల్లా రెడ్డి, ఏలేటి నర్సింహ రెడ్డి, రమణరావు, జోగినిపెల్లి సుధాకర్ రావు, డిల్లీ రామారావు, ఏనుగుల మల్లేష్, నారపాక రమేష్, నల్ల మైపాల్ రెడ్డి, రిక్కల ప్రభాకర్, చిక్రం మారుతి, పర్వతం రమేష్, శ్రీనివాస్ రావు, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో మైదాకు మెరిసే

**కోల్ నవభూమి:–**ఆషాఢ మాసం వస్తే చాలు.. మహిళలకు ముందుగా గుర్తుకొచ్చేది గోరింటాకు. గౌరీ దేవి ప్రతిరూపంగా భావించే మైదాకుతో ఈ మాసంలో ఒక్కసారైనా చేతులను అలంకరించుకోవడం సాంప్రదాయం. సహజంగా పెరిగే మైదాకు చెట్ల ఆకులను తీసుకవచ్చి, రోట్లో వేసి మెత్తగా నూరి ఆ మిశ్రమంతో ఒకరికొకరు చేతులను అలంకరించుకోవడం శాస్త్రీయంగా వస్తున్న అనవాయితీ. దీనిలో భాగంగా గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో మహిళలు ఒక వద్దకు చేరుకొని ఆషాఢ మాసం వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారు. స్థానిక గణేష్ నగర్‌కి చెందిన ఎర్రబెల్లి సుగుణ–లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముందుగా వారాహి అమ్మవారి నవరాత్రి పూజ అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం మహిళలకు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం డివిజన్ మహిళలతో కలిసి చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో ఆకట్టుకున్నారు.

## ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్

# తెలంగాణ పథకాలు: డిప్యూటీ సీఎం



**ఖమ్మం, నవభూమి:–**ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించు కోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు.మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళు ్ళ ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు.ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పొగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు.రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదని మండిపడ్డారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయ లేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.

# 'రాజీవ్ యువ వికాసం' ఎప్పుడు?




**కరీంనగర్ నవభూమి:–** ప్రభుత్వ ఉద్యోగాలు లేవు.. ఉన్నా అరకొర ఉద్యోగాల్లో అవకాశాలు రావు.. ఆఖరుకు స్వయం ఉపాధి కల్పించుకుని పొట్ట పోసుకుందామన్నా ఆ అదృష్టమూ అందిరావడం లేదు అని నిరుద్యోగ యువతీ, యువకులు నిరాశ, నిస్పృహల్లో పడిపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగావకాశాలు దక్కని నిరుద్యోగ యువతీ, యువకుల్లో పెరుగుతున్న నిరాశను తొలగించి ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా అడుగులు వేయించాలని ప్రభుత్వం భావించింది. ఆయా కమ్యూనిటీలకు చెందిన కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి మూడు నెలల క్రితమే ఆ ప్రక్రియను పూర్తి చేసింది. దరఖాస్తుదారుల్లో ఎంత మందికి సహాయం అందించనున్నది, అర్హులకు అందించే సబ్సిడీని బ్యాంకులకు ఎప్పుడు పంపిస్తుంది, అసలు పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తుంది అనే విషయంపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.పథకం ఇలా..రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించుకునే యువతీ, యువకులకు 50 వేల రూపాయల వరకు నూరుశాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. 50,001 రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు విలువచేసే యూనిట్ స్థాపించుకునేవారికి 90 శాతం సబ్సిడీ, 10 శాతం బ్యాంకులోను సమకూర్చాలని, 1,00,001 నుంచి రెండు లక్షల రూపాయల వరకు విలువచేసే యూనిట్ స్థాపించుకునేవారికి 80 శాతం సబ్సిడీ, 20 శాతం బ్యాంకు లోను, 2,00,001 నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు విలువచేసే యూనిట్‌ను సమకూర్చుకునేవారికి 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.పలు కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తులు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 13,354 దరఖాస్తులు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 991 దరఖాస్తులు, బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా 36,509 దరఖాస్తులు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 4,859 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 98 దరఖాస్తులు, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 2154 దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 57,965 మంది రాజీవ్ యువ వికాసం పథకం ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి 4,997 మందికి, ఎస్టీ కార్పొరేషన్ నుంచి 368, బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా 5,550, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 782, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 55, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 2,362 మందికి, మొత్తం 14,114 మందికి ఈ పథకం కింద జిల్లాలో ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. దరఖాస్తులు స్వీకరించి నెలలు గడిచినా ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించకపోవడంతో నిరుద్యోగ యువతీ, యువకులను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్చి 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆ సమయంలో తహసీల్దార్ల నుంచి తీసుకున్న తాజా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జతపరచాలని ప్రభుత్వం చెప్పింది. వాటి కోసం నిరుద్యోగ యువతీ, యువకులు కార్యాలయాల చుట్టూ తిరిగారు. అదే సమయంలో సర్వర్ డౌన్ కావడంతో సర్టిఫికెట్ల జారీ ఆలస్యమయింది. ఈ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి పలువురు తీసుకురావడంతో ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించింది. దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసి రెండు నెలల 20 రోజులు పూర్తయింది. ప్రభుత్వం వీరికి ఆర్థిక సహాయం అందించే విషయంలో స్పందించడం లేదు.జిల్లా స్థాయి కమిటీ అప్రూవ్ చేసినా..తొలుత రాష్ట్ర ఆవిర్భావ దినమైన జూన్ 2న ఈ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పత్రాలు అందజేస్తారని ప్రచారం జరిగింది. ఎంతో ఆశతో ఉన్న యువతీ, యువకులకు ఆ రోజు అది ఆచరణకు నోచుకోకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం కోసం 1,514 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,412 మందికి జిల్లాస్థాయి కమిటీ అప్రూవ్ చేసిందని, 50,001 నుంచి లక్ష రూపాయల రుణం వరకు 2,786 మంది దరఖాస్తులు చేసుకోగా 1067 మందికి అప్రూవ్ చేశారని సమాచారం. ఈ రెండు కేటగిరీల కింద 2,581 మందికి జిల్లా కమిటీ అనుమతి ఇవ్వడంతో జూన్ 2న అందరికి మంజూరు పత్రాలు ఇస్తారని ఆశించారు. ఇప్పటి వరకు ఎవరికీ ఆర్థిక సహాయం అందలేదు. జిల్లావ్యాప్తంగా ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందడానికి 57,965 మంది దరఖాస్తులు చేసుకుంటే అందులో 25 శాతానికి సరిపడా 14,114 మందికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. త్వరలోనే ప్రభుత్వం ఈ ఏడాదికి పెట్టుకున్న లక్ష్యం మేరకు ఆర్థిక సహాయం

## ఎన్టీపీసీలో భగవతి యూత్ హరితహారం




**జ్యోతినగర్, నవభూమి:–**పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్టీపీసీలోని శ్రీ భగవతీ యూత్ అధ్యక్షుడు కొంకటి రవిగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ ష్టానగర్లో పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో దాదాపు 250 మొక్కలు నాటారు. కాలనీవాసులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు కొంకటి రవిగౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవతీ యూత్ సభ్యులు, కాలనీవాసులు వొల్లాల సురేశ్, మామిడాల చంద్రయ్య, రాంపెల్లి శ్రీనివాస్, మాచిడి హేందరౌడ్, పైడసాయి, సాయినాథ రెడ్డి, బుద్దే సతీశ్, బత్తిని శేఖర్ గౌడ్, శివ, డాలియా, జుగల్, సునీల్, మనియార్, మామిడాల గణేశ్, మాదాది పవన్, రామ్మోహన్ గౌడ్, రాజయ్య, ఉన్నారు.

## దళితులకు అంబేద్కర్, జగ్జీవన్ రామ్ రెండు కళ్లలాంటివారు



**కోల్ సిటీ, నవభూమి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళిత వర్గాలకు రెండు కళ్లలాంటివారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖనిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ 49వ వర్ధతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దళిత, అణగారిన వర్గాలకు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.చిన్న వయసులోనే 40 ఏళ్లకు పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా పని చేశారన్నారు. దళిత, అణగారిన వర్గాల చైతన్యం కోసం ఆయన కృషి అజరామరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు. హైకోర్టు న్యాయవాది గొర్రె రమేశ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, వివిధ రాజకీయ పార్టీల, సంఘాల నాయకులు తిప్పారపు శ్రీనివాస్, బొంకూరి మధు, మైస రాజేశ్, కనుకుంట్ల సమ్మయ్య, ఎండీ ముస్తఫా, గట్ల రమేశ్, దూళకట్ట సతీశ్, దాసరి విజయ్, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, శ్రావణ్, వెంకటేశ్, మహేశ్, ఆకునూరి బాల అంకుస్, దుబాసి బొందయ్య, శనిగరపు రామస్వామి, నర్సింగరావు, మహేందర్, శంకర్, వెంకటేష్, రామస్వామి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10 గంటల పని జీవో నెం.282ను రద్దు చేయాలి

**పెద్దపెల్లి నవభూమి:–**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొస్తున్న నేపథ్యంలో కార్మికుల పుండు మీద కారం చల్లిన విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని దినం చేసేందుకు విడుదల చేసిన జీవో నం. 282 తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం. 282 ప్రతులను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమ శక్తిని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు, బడా కంపెనీలు అధిక లాభాలు పొందేందుకు వీలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్న నేపథ్యంలో కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా గుజరాత్ లో బీజేపీ ప్రభుత్వం, కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న జీవో నం.282 తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చేందుకు ఆ రాష్ట్రాల చట్టాలను కాపీ కొడుతూ తెలంగాణలో కార్మికులు 10 గంటల పని చేయాలని చట్టబద్ధత ఉత్తర్వులు జారీ చేసిందని ఆరోపించారు.

## గురుకుల విద్యాలయాల కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:మంత్రి అడ్లూరి

**ధర్మారం, నవభూమి:–**జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించటానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ గురుకులాల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గురుకులాల కాంట్రాక్టర్స్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు పలు సమస్యలను మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా నర్సింగారావు మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలలో గతంలో ఉన్న విధంగానే పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్న సెంట్రలైజ్డ్ టెండర్ విధానాన్ని అమలు అమలుపరిస్తే దీనిపై ఆధారపడిన 5వేల మంది ఆధారపడే కాంట్రాక్టర్స్ ఉపాధి కోల్పోతారని ఆ విధానాన్ని అమలు చేయవద్దని ఆయన కోరారు.అదేవిధంగా కోడిగుడ్ల టెండర్లను కార్పోరేట్ వ్యాపారులకు అప్పగించవద్దని, రోజువారీ మెనూలో అమలులో ఉన్న ప్రకారం ఆరోజు వన్ డే కూరగాయలకు బదులుగా అవి లభించని పక్షంలో మరో కూరగాయలను వండడానికి అవకాశం కల్పించాలని, వంట సిబ్బంది దూర ప్రాంతం నుంచి రావడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విద్యాలయాలలోని సౌకర్యాలు కల్పించాలని నర్సింగ్ రావు మంత్రి కి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గురుకుల కాంట్రాక్టర్స్ చేసిన సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. సాధ్యమైనంతవరకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన వారికి అభయం ఇచ్చారు.తమ ప్రభుత్వం గురుకులాలో చదివే విద్యార్థుల డైట్ ఛార్జీలను గణనీయంగా పెంచడంతో వారికి నాణ్యమైన ఆహారం అందుతుందని లక్ష్మణ్ కుమార్ అన్నారు. తాను మంత్రి పదవి చేపట్టిన తర్వాత పెండింగ్ లో ఉన్న మూడు నెలల బిల్లులను విడుదల చేయించానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అనంతరం గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్ కుమార్ ను సన్మానించారు.ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో..ధర్మారం మండల ఆర్ఎంపీల సంఘం సభ్యులు లక్ష్మణ్ కుమార్ ను సన్మానించి వినతిపత్రం సమర్పించారు. ఎర్రగుంటపల్లి లో ఉన్న ఆర్ఎంపీ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్, నీటి వసతి కోసం బోర్వెల్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ధర్మారంలో పీరీలను నిర్వహణ కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను వారు స్థానిక మైనార్టీ సభ్యులు కోరారు.అనంతరం ఆయన మండల కేంద్రంలో పీరీలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్ల నాయక్, తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామానుజం, ఉపాధ్యక్షుడు ఐరిపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్ఎంపీల మండల అధ్యక్షుడు పుచ్చకాయల మునీందర్, కార్యదర్శి సామల సత్యనారాయణ, కోశాధికారి కుంటూరి ప్రతాప్, ధర్మారం మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.



